విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 2 డిసెంబర్ 2023 8పేజీలు

రూ.4,640కోట్లతో......

జర్మన్ ఎలక్ట్రిక్ బస్సులు తయారీ పరిశ్రమ

యువతకు ఉపాధి దిశగా ముందడుగు : జిల్లా కలెక్టర్

స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తాం: పెప్పర్ మోషన్ సంస్థ సి ఈఓ

విశాలాంధ్ర - పుంగనూరు: జిల్లాలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి చొరవతో దేశంలో అత్యాధునిక టెక్నాలజీతో చిత్తూరు జిల్లా పుంగనూరు లో ప్రముఖ జర్మన్ పరిశ్రమ ఎలక్ట్రిక్ బస్సులు తయారీ చేసే పెప్పర్ మోషన్ పరిశ్రమ ను ఏర్పాటు చేసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. పుంగనూరులో పెప్పర్ మోషన్ ఎలక్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్,పెప్పర్ మోషన్ ఎలక్రిక్ వాహనాల తయారీ సంస్థ సి ఈ ఓ, ప్రతినిధి బృందం తో కలసి శుక్రవారం పుంగనూరు ఎంపిడిఓ కార్యాలయం వద్ద విలేరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెప్పర్ మోషన్ సీఈవో ఆండ్రియాస్ హేగర్,సీటీవో డాక్టర్ మథియాస్ కెర్లర్, సీఎస్‌వో సత్య, ఫైనాన్స్ డైరెక్టర్ ఉవే స్టెల్టర్, నా ఉర్త్ ఎలక్ట్రానిక్ ఇండియా ఎండి హర్ష ఆద్య, పెప్పర్ మోషన్ సిఐఓ రాజశేఖర్ రెడ్డి నల్లప రెడ్డి, సి ఎస్ వో సత్య బులుసు,సీసీవో రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లా చరిత్రలో ఈ దినం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని, రూ.4, 640 కోట్ల పెట్టుబడితో 800 ఎకరాల విస్తీర్ణంలో పుంగనూరు లో ప్రముఖ జర్మన్ పరిశ్రమ పెప్పర్ మోషన్ ఎలక్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర విద్యుత్, ఇందన, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి,

2లో

నిష్పాక్షిక ఓటరు జాబితాకు చర్యలు చేపడుతున్నాం

---- కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ----

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు జిల్లాలో పారద ర్శక, నిష్పాక్షిక ఓటరు జాబితా 2023 కొరకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. శుక్రవారం ఉదయం విజయవాడలోని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి.కారి ముఖేష్ కుమార్ మీనా ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేయ గా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హాజర య్యారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతా యుతంగా కృషి చేయాలన్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గ దర్శకాలపై అవగా హన పెంచుకోవాలన్నారు. డిసెంబర్ 2, 3 శని ఆదివారంలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహిం చే ప్రత్యేక శిబిరాలలో బిఎల్వోలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. డిసెంబర్ 9 లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్క రించాలని సూచించారు. అనామిలీస్ ఓట్లు, పిఎస్ఈ, డిఎస్ఈ జనరేషన్ పక్కాగా చేయాలన్నారు.

2లో

వైకుంఠద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

- డిసెంబరు 17 నుండి జనవరి 14 వరకు ధనుర్మాసం

- టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. భక్తులు క్యూలైన్లలో చలికి ఇబ్బం దులు పడుతూ ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నామన్నారు. 2.25 లక్షల రూ.300/- ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను నవంబరు 10న ఆన్‌లైన్‌లో విడుదల చేశామన్నారు.రోజుకు 2000 టికెట్లు చొప్పున శ్రీవాణి దర్శన టికెట్లు, గదుల కోటాను కూడా నవంబరు 10న ఆన్‌లైన్‌లో విడుదల చేశామని తెలిపారు. అలాగే తిరుపతి, తిరుమలలోని 10 కేంద్రాలలో 94 కౌంటర్ల ద్వారా డిసెంబరు 22 నుండి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తామన్నారు .తిరుపతిలోని ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, శ్రీ గోవిందరాజస్వామి రెండో సత్రం,

2లో

ఓటర్ల ఎన్రోల్మెంట్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలి

జిల్లాలో రెండు రోజులు పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ఓటర్ల నమోదు, మార్పులు, తీసివేతలు, ప్రక్రియ అత్యంత ప్రాధాన్యమైనదని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఈఆర్వోల వరకు ఎటువంటి తప్పిదాలు చేయకూడదని ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు తో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈపీ రేషియో, జెండర్ రేషియో ఉండేటట్లు చూసుకోవాలని ఎటువంటి క్రమరాహిత్యాలు లేకుండా చూడాలనన్నారు. అదేవిధంగా జంక్ క్యారెక్టర్లు 10 ఓట్లు పైగా ఉన్న వాటి మీద ప్రత్యేక దృష్టి ప్రత్యేక డ్రైవ్ లో ఉంచాలని అన్నారు. ఎవరైనా ఎక్కువగా దరఖాస్తులు సమర్పించినట్లయితే అందుకు తగిన ఆధారాలు తప్పనిసరిగా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ లో తప్పనిసరిగా ఉండాలని ఆ విధంగా ఆర్వోలు, ఏఈఆర్వోలు చూసుకోవాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వారి వివరాలను అదే విధంగా వారు దరఖాస్తు చేసుకున్న విధానం దరఖాస్తుకు

సమర్పించాల్సిన ఇతర ఆధారాలను సక్రమంగా ఉండేటట్లు చూడాలన్నారు. అలా లేని పక్షంలో అటువంటి క్లైమ్ లను తిరస్కరించవచ్చునని అన్నారు. బి ఎల్ ఓ లు తప్పనిసరిగా క్లైమ్ ఫారంలను తీసుకువెళ్లాలని ఏవిధంగా వెళ్లేటట్లు చూడాలనిజిల్లా కలెక్టర్ అన్నారు. షిఫ్టింగ్ విషయంలో అత్యంత జాగ్రత్త వహిం చాలని ఎవరైనా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తమ ఓటును మార్చుకోదలిచినట్లయితే ఎక్కడి నుంచి మార్చుకోవాలని భావిస్తు న్నారు అక్కడ వారికి ఓటు లేకుండా ఉండేటట్లు చూడాలని, దాంతోపాటు

2లో

యువతా మేలుకో.. ఓటు విలువ తెలుసుకో

----- చిత్తూరులో ఓటు నమోదుపై భారీ అవగాహన ర్యాలీ -----

విశాలాంధ్ర -చిత్తూరు : యువతా మేలుకో.. ఓటు విలువ తెలుసుకో... నీ తలరాత మార్చుకో, నీ ఓటు.. నీ హక్కు, ఓటు వేద్దాం.. దేశ భవిష్యత్తును మారుద్దాం.. అంటూ వేల గొంతులు నినదించారు. జాతీయ జెండాలు రెపరెపలాడిస్తూ చేయి చేయి కలిపి మహా ర్యాలీగా ముందుకు కదిలారు. మానవహారంగా నిలిచారు. ఓటు హక్కు నమోదు చేసుకుంటామని, అర్హులైన వారి చేత ఓటు నమోదు చేయిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ప్రత్యేక ఓటు నమోదు హక్కు కార్యక్రమంపై అవగాహనలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ద్విచక్ర వాహన ర్యాలీ, ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. నగరపాలక సంస్థ ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు, ఎన్సీసీ విద్యార్థులు, వేల సంఖ్యలో నగరంలోని కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో భాగస్వాములై ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు.ఓటు హక్కు నమోదు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో, కమిషనర్ అరుణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వేప్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటిసారి చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఇంకా ఓటరుగా నమోదు కాని వారికి అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు నమోదు, ఓటు విలువ, సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం మరిన్ని వినూత్న కార్యక్ర మాలను చేపట్టనున్నట్లు జెసీ వివరించారు. ఎక్కువ మంది యువత, మహిళలను భాగస్వాములు చేస్తూ ర్యాలీ, మాన వహారం

2లో

జర్మన్ ఎలక్ట్రిక్ బస్సులు తయారీ పరిశ్రమ

(మొదటి పేజీ తరువాయి) లోక్ సభ ప్యానల్ స్పీకర్ పి.వెంకటమిథున్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. చదువుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగాల కొరకు తన కుటుంబాన్ని, గ్రామాన్ని వదిలి బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్ళే అవసరం లేకుండా పెప్పర్ మోషన్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటు ద్వారా. స్థానికం గా 8100 ఉద్యోగాలు పొందవచ్చునని తద్వారా ఈ పరిశ్రమ చుట్టూ ఉన్న భూముల విలువ పెరుగు తుందని, పుంగనూరు ముఖచిత్రం మారు తుందని, అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా కాలుష్యం చాలా తక్కువ శాతం ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2024 ఫిబ్రవరి నెలలో పరిశ్రమ నిర్మాణం ప్రారంభించేలా ప్రణాళికా రూపొందించడం జరిగిందని, పరిశ్రమ ఏర్పాటుకు స్థానిక ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు. పెప్పర్ మోషన్ సంస్థ సిఈఓ ఆండ్రియాస్ హేగర్ మాట్లాడుతూ భారత దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశంలో ఉన్న జనాభా కారణంగా రవాణా వ్యవస్థలో అధికంగా బస్సులు, ట్రక్కులను వినియోగించడం జరుగుతుందని, దీని ద్వారా అధిక శాతం కార్బన్ వాయువులు వెలువడతాయని, వీటి ద్వారా వాతావరణం కాలుష్యం అవుతుందని, కాలుష్య నివారణ ప్రధాన అంశంగా తమ స్వంత టెక్నాలజీతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను పొందేందుకు ముఖ్యమంత్రి నుండి జిల్లా కలెక్టర్ వరకు అందించిన సహకారం మరువలేని దన్నారు. 2024 మార్చిలో పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని, 2027 సం.లోపు మూడు దశలలో నిర్మాణ పనులు పూర్తి చేసి 1,000 ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కుల తయారీని ప్రారంభించేలా చర్యలు చేపడతామని, చదువుకున్న యువతకు స్థానికంగా ఉపాధి లభిస్తుందన్నారు. పూర్తి ఇంటిగ్రేటెడ్ విధానంలో, పర్యావరణానికి అనుకూలమైన ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్ ల తయారీకి అవసరమైన అన్ని విడి భాగాలను స్థానికంగా తయారు చేయడం జరుగుతుందని, ఈ వాహనాలను ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. పికెయం ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్మాట్లాడుతూ స్థానికంగా యువతకు ఉపాధి కల్పించేలా ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, రాజంపేట ఎంపిల కృషితో పుంగనూరులో పెప్పర్ మోషన్ సంస్థ ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్ ల తయారీ యూనిట్ ను తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని తెలిపారు. ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పరిశ్రమను పుంగనూరులో స్థాపించడం ఎంతో సంతోషకరమని తెలిపారు..ఈ కార్యక్రమం లో పలమనేరు ఆర్ డి ఓ మనోజ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ సీతారాం,ఎంపిడిఓ నాగరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నిష్పాక్షిక ఓటరు జాబితాకు చర్యలు చేపడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)బల్క్ గా అందిన దరఖాస్తులపై కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా తొలగించరాదని స్పష్టంచేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్వోలు రిజిస్టర్లను తప్పని సరిగా నిర్వహించాలని సూచించారు. నిరంతరం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ పనిలో నిమగ్నం కావాలన్నారు. కలెక్టర్ వివరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు జిల్లాలో పారదర్శక, నిష్పాక్షిక ఓటరు జాబితా 2023 తయారీ కొరకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ హరిత, శ్రీనివాసులు, కోదండ రామిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, కిరణ్ కుమార్, నిశాంత్ రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువతా మేలుకో.. ఓటు విలువ తెలుసుకో

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమాలను నిర్వహించిన కమిషనర్ అరుణ, ఆర్డీవో చిన్నయ్యలను అభినందించారు.కమిషనర్ అరుణ మాట్లాడుతూ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయడం కోసం 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ లోపల సంబంధిత పోలింగ్ కేంద్రం బిఎల్వో వద్ద ఫారం -6 పూర్తి చేసి, సరైన ధ్రువపత్రాలు అందించాలన్నారు. ఇంకా ఓటు హక్కు నమోదు చేసుకోని వారికి అవగాహన కల్పించడం కోసమే ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమం ద్వారా స్ఫూర్తి పొంది 18 సంవత్సరాలు పూర్తయిన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో చిన్నయ్య ,సహాయ కమిషనర్ గోవర్ధన్, తాహసిల్దార్లు మురళీమోహన్, కిరణ్ కుమార్, సీఎంఎం గోపి, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎసీపీ రామకృష్ణుడు, , నగరపాలక అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు, ఎన్సీసీ విద్యార్థులు, నగరంలోని వివిధ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటర్ల ఎన్రోల్మెంట్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి) గ్రామసభను నిర్వహించి గ్రామంలో అతని నివాసాన్ని ధృవీకరిస్తూ పలువురు సాక్షి సంతకం చేయించుకోవాలని అన్నారు అదేవిధంగా ఫోటోగ్రాఫ్ కూడా తీసుకోవాలని తెలిపారు. ఫారం ఏడు విషయంలో ఎటువంటి అనుమానాలు వచ్చిన తిరస్కరించవచ్చునని అదే విధంగా ఫారం ఆరు విషయంలో తగిన ధ్రువీక రణలు సమర్పించాలని అన్నారు. ఈ ఆర్ ఓ లు ఎప్పటికప్పుడు బిఎల్వోలు హాజరు అయ్యారా లేదా అనే విషయం పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ నెల 2, 3తేదీ లలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్వో రాజశేఖర్, ఈ ఆర్ ఓ లు శ్రీనివాసులు, మనోజ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివయ్య, చిన్నయ్య,సుజన, భవాని లతోపాటు ట్రైన్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న, ఈవీఎం గోడౌన్ నోడల్ అధికారి చంద్రశేఖర నాయుడు తహసిల్దార్లు పాల్గొన్నారు.

వైకుంఠద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమలలో స్థానికుల కోసం కౌస్తుభం విశ్రాంతి గృహం వద్ద టోకెన్ కౌంటర్లు ఏర్పాటుచేస్తామన్నారు.దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. దర్శన టికెట్లు లేని భక్తులు తిరుమలకు రావచ్చు గానీ దర్శనానికి అనుమతించబడరు. భక్తులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరడమైనది. ఈ సందర్భంగా డిసెంబరు 22 నుండి 24వ తేదీ వరకు, డిసెంబరు 31, జనవరి 1వ తేదీల్లో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను రద్దు చేయడమైనది. ఈ సేవలను డిసెంబరు 25 నుండి 30వ తేదీ వరకు ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుంది. డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు సహస్రదీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తామన్నారు.- 12వ తేదీ నుండి అధ్యయనోత్స వాలు...ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం కావడంతో ఉదయం సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై పఠనం జరుగుతుంది. ఈ సందర్భంగా తిరుమల శ్రీ పెద్దజీయర్ మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి భక్తులందరు పఠించేలా ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు .డిసెంబరు 28న తిరుమలలో ప్రణయకలహ మహోత్సవం నిర్వహిస్తాం.- భక్తులకు అందుబాటులో టీటీడీ డైరీలు, క్యాలెండర్లు 2024వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితోపాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో అందుబాటులో ఉన్నాయి. తిరుమలలో గదులు పొందిన భక్తులు కాషన్ డిపాజిట్ ప్రస్తుతస్థితిని తెలుసుకునేందుకు టీటీడీ వెబ్సైట్లో కాషన్ డిపాజిట్ రీఫండ్ ట్రాకర్ను పొందుపరిచాము. భక్తులు గది బుక్ చేసుకున్న మొబైల్ నంబరుతో వెబ్సైట్లో లాగిన్ అయి అకామడేషన్ - బుకింగ్ హిస్టరీ - ఆఫ్లైన్ అకామడేషన్ సిడి రీఫండ్ ట్రాకర్ను క్లిక్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

సేవా భావంతో ముందుకు సాగాలి

: ఎన్ వి ఆర్ ట్రస్ట్ వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర – చౌడేపల్లి : అందరం సేవా భావంతో ముందుకు నడవాలని ఎన్.వి.ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు మండలంలోని పంచాయతీ కేంద్రం లద్దిగం నందు ప్రజలతో మమేకం కార్యక్రమం నిర్వహించారు ఆయన రాకతో లద్దిగం నందు పండగ వాతావరణం నెలకొంది గ్రామం లోని జామియా మసీదు నందు మదరస జమాత్ వారి కొరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ గదికి భూమి పూజ చేశారు గ్రామంలోని రామాలయం నిర్మాణం కొరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు సామాజిక అవసరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు యువకులు బాణా సంచాలు బళ్లారి డ్రమ్ములతో ఆహ్వానం పలకగా మహిళలు మంగళ హారతులతో ఆయనకు ఎదురెళ్లి స్వాగతం పలికారు స్వాగతం పలికారు ఎన్ వి ఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, సందీప్ రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట రెడ్డి, జయపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి,వెంకట రమణ రెడ్డి, విరుపాక్షి, లద్దిగం యూత్ వసీం, కాలేషా, చంద్ర బాబు, నారాయణ మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర – కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ ఆధ్వర్యంలో కార్వేటినగరం గంగాధరనెల్లూరు వాసి దాత దీపక్ కుమార్ తాళ్ల కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగో పాలస్వామి ఆలయంలో వంద మందికి అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం అభినందనీ యమన్నారు. ఇలా ప్రతి భక్తుడు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం, శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు. టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ప్రజల్లోకి ముమ్మరంగా మినీ మ్యానిఫెస్టో

విశాలాంధ్ర – గంగవరం: బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ మరియు జనసేనల సమన్వయంతో రూపొందించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకెళ్ళనున్నట్లు పలమనేరు పట్టణ టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాట్ యాప్ మరియు మినీ మేనిఫెస్టో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఆర్.బి. సి కుట్టి మరియు ప్రధాన కార్యదర్శి గిరిబాబులు నాయకులకు వివరించడంతో పాటు సందేహాలను నివృత్తి చేశారు. ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో లోని అంశాలను క్షుణ్ణంగా వివరించడంతో పాటు భవిష్యత్ లో చేకూర్చే లబ్ధి కొరకు కుటుంబంలోని సభ్యుల వివరాలను ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో రూపొందించిన పత్రాలను వార్డు ఇంచార్జిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా, మదన్,మురళి, వీరప్ప, సుధాకర్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, అబ్దుల్లా, సురేష్ తదితరులు ఉన్నారు.

పాడి రైతుల ఆర్థికాభివృద్ధికోసమే

జగనన్న పాల వెల్లువ

విశాలాంధ్ర – కార్వేటినగరం: పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాలవెల్లువ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయం వీధిలో జగనన్న పాలవెల్లువ కేంద్రాన్ని సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో నూతనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాడి రైతులు ప్రైవేటు యాజమాన్యం చేతుల్లో మోస పోకుండా జగనన్న పాలవెల్లువ ద్వారా గిట్టుబాటు ధర కల్పిస్తోందని చెప్పారు. అదే విధంగా పాడి ఆవుల కోసం ప్రభుత్వం మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు రుణ సౌకర్యం కల్పించి పాల దుబడిని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాడి రైతులు ప్రతి ఒక్కరూ జగనన్న పాలవెల్లువ సెంటర్లను సద్వినియోగం చేసుకుని గిట్టుబాటు ధరతో ఆర్థింగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోను జగనన్న పాలవెల్లువ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ క్రమంలో ఉప సర్పంచ్ శేషాద్రి, ఎంపీడీవో మోహనమురళి, వెటర్నరి అసిస్టెంట్ రమేష్, మహిళలు పలువురు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర- సత్యవేడు: జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం సత్యవేడు, నాగలాపురం పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు.ఈ సంద ర్భంగా పోలీస్ స్టేషన్ల లో పలు రికార్డులను పరిశీలించి వివరా లు ఆరా తీశారు. స్టేషన్ల పరిధిలో పెండ ింగ్లో ఉన్న కేసులను త్వరి తగతంగా పరి ష్కరించేందుకు చొరవ చూపాలని పోలీ సులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉన్నతా ధికా రుల ఆదేశాల మేరకు జిల్లాలో సమస్యాత్మక ప్రాం తాల్లో శాంతి భద్రతల అంశా లపై దృష్టి సారించినట్లు తెలిపారు. తదనం తరం నాగలాపురం వేద నారాయణ స్వామిని దర్శించు కున్నారు. సీఐ శివ కుమార్ రెడ్డి, ఎస్ఐ ఓబయ్య,ఆలయ అర్చకులు ఎస్పీకి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అర్చ కులు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు పలికారు. తదనంతరం సురుటు పల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామిఆలయాన్ని దర్శిం చారు. స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బాలాజీ రెడ్డి తదితరు లు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశా రు.తర్వాత శ్రీ మరగదాంబికా వాల్మీకేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం,పల్లి కొండే శ్వర స్వామి వారిని దర్శిం చుకుని పూజలు చేశా రు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రో చ్చారణ మధ్య ఎస్పీ పరమేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించారు. తదనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బాలాజీ రెడ్డి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులుముని వేలు,సురేష్,ఆలయ ప్రత్యేకఆహ్వాని సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం

- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : పేదరిక నిర్మూలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు .శుక్రవారం పా కాల గ్రామపంచాయతీలో నిర్వహించిన వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయని కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల లో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం రూపొందించబడిందని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సత్వరమే అందేలా చర్యలు చేపట్టారని,అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ స్ఫూర్తితో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజా సంక్షే మం కోసం పాటుపడుతున్న ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ప్రజలను కోరా రు. ప్రధాని ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో పాకాల సర్పంచ్ కస్తూరి, జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఎంపీపీ లోకనాథం ,ఎంపీడీవో ప్రభాకర్ , ఇ ఓ ఆర్ డి మాలతి , ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, ఈ ఓ మోతి ,మాజీ తుడా చైర్మన్ ఎల్. బి .ప్రభాకర్ ,వైసీపీ మండల కన్వీనర్ నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన రెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ,మంత్రి సోదరులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలంలోని శు క్రవారం ఉదయం రాష్ట్ర మంత్రి ఆర్.కె రోజా సోదరులు వై.రాం ప్రసాద్ రెడ్డి నారాయణవనం మండల వైస్సార్సీపీ సీనియర్ నాయ కులు, మాజీ ఎంపీపీ,డీసీసీబీ మాజీ డైరెక్టర్ కీ .శే సుదర్శన రెడ్డి పార్థివ దేహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. సుదర్శన రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుదర్శన రెడ్డి సీనియర్ నాయకులుగా, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసారని రాంప్రసాద్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఆయన అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఖాయం

కాంగ్రెస్ పార్టీ గూడూరు ఇన్ చార్జ్ పరిమళ

విశాలాంధ్ర - గూడూరు : దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం ఖాయమని ఆ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పరిమళ వెంకటేశ్వరరావు తెలిపారు. గూడూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటబోతోందన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి కావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాసాచారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పాకాల : స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ ఎయిడ్స్ డే సందర్భంగా కళాశాలలోని ఎన్. ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల నుండి పట్టణం విధులలో ర్యాలీ నిర్వహి ంచారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,ఈ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని , ఉపయోగించిన బ్లేడ్లు, సిరం జిలు మరలా వాడరాదంటూ నినాదాలు చేస్తూ ప్లే కార్డులను ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మొహిద్దిన్ భాష, ఎన్ఎస ఎస్ ప్రోగ్రాం అధికారి మాసలామణి, అధ్యాపకులు రమేష్ కుమార్, ఆది శేఖర్ రెడ్డి, రవి ,లక్ష్మి ప్రసాదరెడ్డి , చిట్టి కళావతి , రమణమ్మ , మాధవి విష్ణు ప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

పలువురి మృతికి మోహిత్ రెడ్డి నివాళి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో శుక్రవారం మృతి చెందిన పలువురికి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులర్పించారు. మండలంలోని సామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సామి రెడ్డి పల్లెలో విశ్రాంత ఉపాధ్యాయులు రఘు నాథరెడ్డి ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న మోహిత్ రెడ్డి సామిరెడ్డిపల్లికి వెళ్లి రఘునాథ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంత రం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఊట్ల వారి పల్లెలో మృతి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయ రెడ్డి సతీమణి గోవిం దమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘ టించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆయనతోపాటు స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

గంటాను సన్మానించిన చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ మంత్రి, విశాఖ (ఉత్తర) శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును శుక్రవారం తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష సన్మానించారు. గంటా శ్రీనివాసరావు తన జన్మదినం పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం విచ్చేశారు. ఆలయం వద్ద గంటా శ్రీనివాసరావును చక్రాల ఉష ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

ఎం.ఎల్.ప్రవీణ్ కుమార్ ను సన్మానించిన చంద్రగిరి మండలం రేషన్ డీలర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర - చంద్రగిరి: నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంఎల్.ప్రవీణ్ కుమార్ ను చంద్రగిరి మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. మందాది వెంకటరావు ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఉమ్మడి చిత్తూరు జిల్లా రేషన్ డీలర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎం.ఎల్ .ప్రవీణ్ కుమార్ ను చంద్రగిరి మండలం రేషన్ డీలర్స్ అసోసి యేషన్ నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రవర్తి రెడ్డి, నారాయణ స్వామి, తులసీ, మండలం లోని రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

వైకాపా పాలనలోనే దళితులపై దాడులు

- టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు

విశాలాంధ్ర - గూడూరు : వైకాపా పాలనలోనే దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని, సీఎం జగన్మోహన్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని టిడిపి ఎస్సీ సెల్ గూడూరు నియోజకవర్గ అధ్యక్షుడు పెంచలయ్య ఆరోపించారు. నెల్లూరు నగ రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న దళిత శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు గూడూరు పట్టణం నుండి టిడిపి దళిత విభాగం నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. తెలుగు దేశం పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాలు మేరకు దళిత శంఖారావం కార్యక్రమాన్ని శుక్రవారం నెల్లూరులో నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గ పరిధిలోని టిడిపి దళిత విభాగం నాయకులు వాహనాల్లో గూడూరు పట్టణం నుండి నెల్లూరుకు బయలుదేరి వెళ్లారు. వైకాపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, అమానుష సంఘటనలు రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా దళిత శంఖారావం కార్యక్రమం పార్టీ చేపట్టిందని తెలిపారు. దళితులకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను వైకాపా ప్రభుత్వం ఎత్తేసి మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతదేశ చరిత్ర - సంస్కృతిపై అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎస్వీపి డిగ్రీ ప్రభుత్వ కళాశాల నందు భారతదేశ చరిత్ర - సంస్కృతిపై ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకులు అతిథి ఉప న్యాసం ఇచ్చారు. ఎస్వీపి ప్రభుత్వ డిగ్రీ కళాశా లకు విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యా లయం నుంచి హిస్టరీ ఆర్కియా లజి శాఖ అధ్యా పకులు సూర్యనారాయణ 'భారతదేశ చరిత్ర - సంస్కృతి'పై విద్యార్థులకు ఉపన్యసించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి పూర్వ విద్యార్థి అయిన ఎస్వీయూ హిస్టరీ డిపార్టుమెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దీనదయాల్ విద్యా ర్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీలలిత, జెకెసి కోఆర్డినేటర్ గంగారామ్, తెలుగు విభాగాధిపతి, కళాశాల న్యూస్ రిపోర్టర్ సంక్రాంతి రాజేం ద్రుడు, పరంధామ, ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ఎన్నికల కమిషను ఆదేశాల మేరకు శని, ఆదివారం రెండు రోజుల పాటు ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉద యం 10నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఎలక్షన్ క్లెయి ములు, ఫారం-6 (నూతన ఓటరు చేర్పులు), ఫారం-7 (తొలగింపులు), ఫారం-8 (సవర ణలు, ఓటును ఒక పోలింగు కేంద్రం నుంచి మరొక పోలింగు కేంద్రానికి బదిలీ/ఒక నియోజ క వర్గం నుంచి వేరొక నియోజక వర్గానికి బదిలీ) తీసుకుని బీఎల్వోల యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. 18 ఏళ్లు పైబడిన వారందరూ ఈప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రమేష్ బాబు కోరారు.

చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు

చైర్మన్‌గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా చేగు గోవర్ధన్‌గుప్తా

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మార్కెట్ యార్డు చైర్మన్ గా రామిరెడ్డిపల్లి పంచాయతీ కూచువారిపల్లికి చెందిన కొటాల చంద్ర శేఖర్ రెడ్డిని, వైస్ చైర్మన్ గా చంద్రగిరి పట్టణానికి చెందిన చేగు గోవర్ధన్ గుప్తాలను నియమించేందుకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు విడు దల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సంబ ంధిత శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపించారు. చంద్ర గిరి నియోజకవర్గ కేంద్రంగా ఓ వ్యవసాయ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయించిన ఘనత కూడా ఎమ్మెల్యే చెవిరెడ్డికి దక్కుతుంది. ఈ మార్కెట్ యార్డు పరిధిలో చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాలను కలప డంతో పాటు అక్కడి వారికి కూడా డైరెక్టర్లుగా స్థానం కల్పిస్తూ అందరికీ సముచిత న్యాయం కల్పించారు ఎమ్మెల్యే చెవిరెడ్డి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్న నాయకులకు సముచిత పదవులు కల్పిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ఆ పార్టీ నేతల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

నిరుద్యోగులకు భోజనం

విశాలాంధ్ర - తిరుపతి : ఎస్వీ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు ఉద్యోగాల కోసం యూనివర్సిటీ లైబ్రరీ ఎదురుగా చెట్టు కింద ఒక పూట తిని ఒక పూట తినకుండా బ్యానర్స్ కింద బ్యాగులు పెట్టుకొని చదువుకోవడం జరుగుతున్నది. చదువుకున్న నిరుద్యోగులకు ఏఐఎస్ఎఫ్, సిపిఐ పార్టీ నాయకులు మధ్యాహ్నం ఒక పూట భోజనం పెట్టాలని ఆలోచనతో మంచిని పెంచు సమస్త ద్వారా 130 మందికి ప్రతిరోజు భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈరోజు నాలుగవ రోజు ఓటేరు సిపిఐ ట్యూషన్ సెంటర్ లో చదువుతున్న తేజస్విని పుట్టినరోజు సందర్భంగా నిరుద్యోగులకు భోజనం పెట్టడం జరిగింది.

సుదర్శనరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ తిరుపతి పార్లమెంట్ పరిధి, సత్యవేడు నియోజకవర్గం, నారాయణవనం మండల మాజీ ఎంపిపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శనరెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన నిన్న చెన్నై అపోలో హాస్పిటల్లో కన్నుమూశారు. ఇదిలా ఉండగా నేడు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నారాయణవనం లోని వారి స్వగృహంలో ఆయన భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.

సైనిక్,నవోదయ ప్రవేశ పరీక్షకై విశ్వంలో ఉచిత నమూనా పరీక్ష ,అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్ లో ఆదివారము (03/12/2023) ఉదయం 9:00 గం లకు సైనిక్,నవోదయ,మిలటరీ స్కూల్స్ లో 2024 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో జరుగబోవు ప్రవేశ పరీక్షకు సంబంధించి ఉచిత అవగాహన సదస్సు మరియు నమూనా పరీక్ష నిర్వాహించబడునని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు,విశ్వం విద్యా సంస్థల అధినేత డా.ఎన్.విశ్వనాథ్‌రెడ్డి తెలియచేశారు.అవగాహన సదస్సుకు 4వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తలిదండ్రులు పాల్గొని ఈ పోటీ పరీక్ష వివరాలు, వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలుపుతూ పరీక్ష లో సీట్లుపొందడానికిమెలుకువలనుపద్దతులనుతెలుపబడునని తెలిపారు.మరిన్నివివరాలకు 9399976999/8688888802నెంబరులకుసంప్రదించవచ్చునని తెలిపారు.

చంద్రబాబును కలసిన గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం రేణిగుంట విమానాశ్రయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. నారా చంద్రబాబునాయుడు తన సతీమణి నారా భువనేశ్వరితో కలసి తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని అమరావతికి వెళ్లడానికి రేణిగుంట విమానాశ్రయానికి వచ్చారు. ఈ సందర్భంగా గాలి చలపతినాయుడు ఆయన్ను కలిశారు. అదేవిధంగా ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

పేదవాడి గుండె చప్పుడు జగన్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని వి ఎస్ పురం శుక్రవారం గ్రామంలో సర్పంచ్ సిద్దమ్మ , వైఎంఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వ ర్యంలో ఆంధ్రకు ఎందుకు జగన్ కావాలి కార్యక్రమం నిర్వహిం చారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు విద్యానాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి మణి నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ చేయని అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాల నలో నాడు నేడు పాఠశాల అభివృద్ధి, సచివాలయ భవనాలు నిర్మాణం పనులు, ఆరోగ్య వ శిబిరాలతో వైద్య సేవలు, మండల పరిపాలన నుండి గ్రామ పరిపాలన వరకు ప్రజల అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి కే దక్కుతుందన్నారు, నవరత్నాలు తో చెప్పని సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందించారు, గ్రామాల రూపురేఖలు మార్చిన ప్రభుత్వం ఇది అందుకే జగన్ కావాలి అన్నారు ఈ గ్రామంలో సుమారు 12 కోట్ల రూపాయలు పైచిలక పనులు అభివృద్ధి జరిగాయన్నారు, పేదల పాలిట పెన్నిధి జగన్మోహన్ రెడ్డి అన్నారు, అందుకే ఆంధ్ర రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మో హన్ రెడ్డినీ గెలిపించుకో వాలన్నారు,ఎందుకు కావాలంటే ప్రతి ఇంటికి ఆయన ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలు రుణాలు పంచాయతీలో జరిగిన అభివృద్ధిపై క్లుప్తంగా బోర్డుపై ప్రజలకు తెలియపరిచారు, సంక్షేమ పథకాలను కరపత్రాలు ద్వారా తెలుసుకోవా లన్నారు, సచివాలయం పరిధిలో అభివృద్ధి జరిగిన పనులు వివరిం చారు, గ్రామంలో పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు,గ్రామంలో ప్రతి ఇంటిపై పార్టీ జెండాను ఎగరవే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ డెంట్ త్రివిక్రమ రావు, జొన్నలు గోపాల్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, కోటీశ్వరావు, గురునాథం, జీ. గురవయ్య, నాయకులు పంచాయతీ కార్యదర్శి వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు,

రూ.7.65 కోట్లతో చంద్రగిరి మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నిర్మాణ పనులు

విశాలాంధ్ర - చంద్రగిరి: రూ.7.65 తో చేపట్టిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నిర్మాణ పనులకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. శుక్రవారం ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత వేడుకగా ఆయన ఈ ఆలయ పునః నిర్మాణ పనులను ప్రారంభించారు. అమ్మవారి కృపా కటాక్షాలతో నిర్మాణ పనులు నిర్విఘ్నంగా కొనసాగుతాయన్న ఆయన తెలిపారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి పూర్ణ కుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ప్రత్యేక పూజల నడుమ ఆలయ పునః నిర్మాణంలో అత్యంత కీలక ఘట్టమైన మొదటి స్థూపం నిర్మాణ పనులు ఆయన ప్రారంభించారు.శ్రీ కృష్ణదేవరాయల కాలం నాటి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం గర్వంగా ఉంద న్నారు. ఆలయ పునః నిర్మాణంలో ఆధ్యాత్మికత ఉట్టి పడేలా, భక్తుల మనోభావాలకు అనుగుణంగా, ఇతర ఆలయాలకు రోల్ మోడల్ తీర్చిది ద్దనున్నట్లు వెల్లడించారు. నాడు శ్రీకృష్ణదేవరాయలు ఆలయ నిర్మాణం చేపట్టగా నేడు పునః నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంకల్పించారని తెలిపారు.టీటీడీ, దేవాదాయ శాఖ నుంచి రూ.4.30 కోట్లు, తుడా రూ. 1.20 కోట్లు నిధులు కేటాయించేందుకు ఎమ్మెల్యే కృషి ఎనలేనిదన్నారు. భక్తులు సైతం తమవంతు విరాళాలు రూ. 1.30 కోట్లు అందజేసి భక్తిని చాటుకున్న ప్రతి ఒక్క దాతకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆలయాలతో పాటు పంచాయతీల అభివృద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి అభినందనీయమని చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. ప్రతి పంచాయతీకి రూ.2 కోట్ల మేర అభివృద్ధి పనులకు నిధులు కేటా యించినట్లు మోహిత్ రెడ్డి తెలిపారు. ప్రజలు విశ్వసిస్తున్నట్లుగానే ఎమ్మె ల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాలన కొనసాగించారని రాష్ట్రంలోనే చంద్ర గిరిని అన్ని రంగాల్లో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దినట్లు మోహిత్ తెలి పారు. శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నిర్మాణ పనుల శంఖుస్థా పనకు విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, సింగిల్ విండోఛైర్మెన్‌మల్లంచంద్రమౌళిరెడ్డి, ఆలయ ఐఠతిమ్మా రెడ్డి, ఆలయపాలక మండలిసభ్యులు, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు ఉన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిక : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఏకలవ్య ఆదర్శగురుకుల పాఠశాలలో ఎయిడ్స్ పై అవగా హనా సదస్సు నిర్వహించడం జరిగింది. సురక్షితం కానీ లైంగిక సంపర్కాల ద్వారా, మాదక ద్రావ్యాలు వాడటం ద్వారా ఈ జబ్బు ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుం దన్నారు, తల్లి గర్భం నుండి బిడ్డకు సంక్రమించవచ్చు. వీటిని అవగాహన చేసుకొని మంచి అలవాట్లతో, పరీక్ష చేసిన రక్తం ఎక్కించడం, మాదక ద్రవ్యలకు దురంగా ఉండటం, సురక్షిత లైంగిక పద్ధతు లు పాటించటం మొదలైన చర్యలు ద్వారా ఎయిడ్స్ పారద్రోలా వచ్చన్నారు,ఈ కార్యక్రమం లో సి హెచ్ ఒ వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సం

విశాలాంధ్ర చిన్నగొట్టిగల్లు: చిన్న గొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వాన్ని పురస్కరించుకొని చిన్న గొట్టిగల్లు పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని ఈ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు, వచ్చిన రోగితో ఎలా ఉండాలి ,ఎలా ఉండకూడదో, పుర ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు, ఎయిడ్స్ వ్యాధి గురించి కూలంకుశంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ నాయక్ , శ్రీ వై రవీంద్ర , అధ్యాపకులు శ్రీమతి నాగరాణి హరి, శ్రీ మల్లారెడ్డి , అధ్యాపక, అధ్యాపక కేతర సిబ్బంది పాల్గొని, విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు.

ఎయిడ్స్ రక్కసిని తరిమికొట్టండి

-హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ

విశాలాంధ్ర - చంద్రగిరి: సమాజంలో ఎయిడ్స్ లేకుండా తరిమికొట్టాలని అందరు దానికి సహకరించాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన జరుపబడే ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాల, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ లోని ఆరోగ్య పరిశోధన విభాగం కు చెందిన "ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధన విభాగం (ఎం.ఆర్.హెచ్.ఆర్.యు)", చంద్రగిరి లోని గ్రామీణ వైద్య ఆరోగ్య శిక్షణ కేంద్రం (ఆర్. హెచ్. టి. సి.) ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిం పబడింది. హెచ్ఐవి వైరస్ గురించి, దాని వలన సంక్రమించే ఎయిడ్స్ వ్యాధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దీనిలో భాగంగా ఎం.ఆర్.హెచ్.ఆర్.యు శాస్త్రవేత్తలు డా. జి. వెన్నెల సాహితి మరియు డా. యు.వి. ప్రసాద్‌టీ ఆర్. హెచ్. టి. సి. హెల్త్ ఆఫీసర్ డా. పి. శశికళ, మెడిక ల్ ఆఫీసర్స్ డా. యుగంధర్, డా. మధుసూదన్, డెంటిస్ట్ డా. రేవతీటీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కళ్యాణ చక్రవర్తి, చంద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిం టెండెంట్ డా. వేంకట హరి ప్రసాద్ మరియు సిబ్బంది, ఐ.సి.టి.సి. కౌన్సెలర్ తేజస్విని, ఆర్. హెచ్. టి. సి సిబ్బంది, ఎం.ఆర్ .హెచ్.ఆర్.యు. సిబ్బంది, శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాల పి.జి. విద్యార్థినీ విద్యార్థులు మరియు చంద్రగిరిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎం.పి.హెచ్. డబ్ల్యు. విభాగం జూనియర్ లెక్చరర్ వాసంతి గారి ఆధ్వర్యంలో ఆ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

జాతీయ ఎయిడ్స్ దినోత్సవం

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం : తిరుపతి జిల్లా యర్రావా రిపాలెం మండలం, నెరబైలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,డాక్టర్ బి వై కృష్ణ చైతన్య ,డాక్టర్ జై సుమంత్ ఆధ్వర్యంలో జాతీయ ఎయిడ్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి ఎం. నరసింహ ప్రసాద్, సూపర్వైజర్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు , నెరబైలు గవర్న మెంట్ జూనియర్ కాలేజ్, విద్యార్థి విద్యార్థులు ,అధ్యాపకులు పాల్గొనిరి ,ఆరోగ్య విద్య ద్వారా ఎయిడ్స్ నినాదాలతో నెరబైలు గ్రామం అంతా ర్యాలీ నిర్వహించారు. అందరిచే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్విమ్స్ యూనివర్సిటీ ఫిజియోథెరఫి విభాగపు వైద్యులకు

ఇంటర్‌నేష్నల్ ఫిజియోథెరఫి కొలిక్వియం-2023 అవార్డులు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఫిజియోథెరపీ విభాగపు వైద్యులకు శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ చెన్నై నందు నవంబర్ 29, 30- 2023వ తేదీలలో రెండు రోజుల పాటు జరిగినటువంటి ఇంటర్నేషనల్ ఫిజియో థెరఫీ కొలిక్వియం-2023 నందు స్విమ్స్ ఫిజియోథెరఫీ కాలేజ్ డాక్టర్లు వివిధ అంశాలపై ఇచ్చిన ప్రజంటేషన్ల కు గానూ మొదటి, తృతీయ అవార్డు లను తీసుకున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ తెలియ జేశారు.ఫిజియోథెరఫి కమ్యూనిటీలోని నిపుణుల మధ్య జరిగిన సమావేశం లో మన స్విమ్స్ కు సంబంధించిన ఫిజియోథెరఫీ కాలేజీ డాక్టర్ మాధవి అసోసియేట్ ప్రొఫెసర్. డాక్టర్ వి.శ్రీకుమారి శ్రీవం అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరిం చారు. అధ్యాపకులు డాక్టర్ కామేశ్వరి అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరిం చారు.రీసెర్చ్ స్కాలర్ ఎం. గోవింద నాయక్ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరిం చారు.స్విమ్స్ ఫిజియోథెరఫీ కాలేజ్ అధ్యాపకులు డాక్టర్ కామేశ్వరి మరియు రీసెర్చ్ స్కాలర్ ఎం గోవింద నాయక్‌లకు మొదటి, తృతీయ బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భ ంగా ఇంటర్నేషనల్ ఫిజియోథెరఫీ కొలిక్వియం- 2023 నందు స్విమ్స్ ఫిజియో థెరఫీ కాలేజీ విభాగం వారికి అవార్డులు రావడం సంతోషదాయకమని, వీరిని ఈ రోజు 01.12.2013వ తేదిన డైరెక్టర్ ఛాంబర్ నందు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ అభినందించారు.

హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

విశాలాంధ్ర - గూడూరు : లారీ డ్రైవర్ హత్యకేసులో ముగ్గురికి 14 ఏళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 12 వేలు జరిమానా విధిస్తూ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి శుక్రవారం తీర్పు ఇచ్చారు. వివరాల మేరకు ప్రకాశం జిల్లా పెర్నామిట్టకు చెందిన శేషుకుమార్ లారీడ్రైవర్ గా, గుంటూరు అవినాష్ క్లినర్ గా ఉన్నారు. 2015 లో కేరళకు చేపల లోడుతో వెళ్లి లోడు తాలూకు డబ్బులతో తిరిగివస్తుండగా క్లీనర్ అవినాష్ ముందుగానే తన స్నేహితులైన జేష్ఠ వెంకటేష్, పోనుగంటి సుబ్బారామిరెడ్డి లకు సమాచారం ఇచ్చి డ్రైవర్ శేషుకుమార్ ని హతమార్చాలని ప్లాన్ వేసుకున్నారు. ఈ క్రమంలో వెంకటేష్, సుబ్బారామిరెడ్డిలు కారులో కాళహస్తి దగ్గర వేచి ఉండి, అవినాష్ తో కలిసి డ్రైవర్ శేషుకుమార్ ని హతమార్చి నాయుడుపేట కాళహస్తి రోడ్డులో శేషుకుమార్ మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టారు. విచారణ చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా విచారణ అనంతరం నిందితులకు జీవిత ఖైదు విధించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుహాసిని వాదించారు.

ఓటు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు నమోదు ప్రక్రియపై డిసెంబర్ రెండు,మూడు తేదీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా వరదయ్య పాలెం తహసిల్దార్ గౌరీ శంకర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మండలంలో శనివారం,ఆదివారం రెండు రోజులు పాటు ఆయా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బిఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 10:00 గంటలు నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటున్న బిఎల్వోలకు కొత్తగా ఓటు నమోదు సంబంధించి అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు ఫారం 6, తొలగింపులు కోసం ఫారం 7, చేర్పులు,సరిచేయుట,ఓటు బదిలీలకు సంబంధించి ఫారం 8 ను పూరించి బిఎల్వోలకు అందించాలన్నారు. మండలంలోని దాదాపు 46 మంది బిఎల్వోలు ఓటు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జగనన్నతోనే పేదలకు సంక్షేమం: మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని ఐదవ సచివాలయ పరిధిలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జోరుగా సాగింది ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష పార్టీ నాయకులు కార్యకర్తలు కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు తో కలిసి వాడ వాడల ఇంటింటా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరల రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వివరించడం జరిగింది జగన్మోహన్ రెడ్డి తోనే పేదలకు సంక్షేమ అభివృద్ధి అందుతాయని తెలియజేశారు. పట్టణాన్ని అన్ని విధాలుగా సుంద్రీకరణ చేస్తూ రోడ్లు విస్తరింప చేయడంతో పాటు ఎక్కడెక్కడ మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేసినటువంటి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కి ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో అండగా నిలబడాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగారపు జయరాం సచివాలయ కన్వీనర్ వరద రెడ్డి కౌన్సిలర్లు మనోహర్ బి సుప్రియ కాళిదాసు జేఎస్ నర్సింలు మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా పెయింట్ శ్రీనివాసులు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆర్మీ,నేవీ, ఎన్.సి.సి క్యాడెట్లు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా,విద్యానగర్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు,ఈ ర్యాలీని ప్రారంభించిన కళాశాల డైరెక్టర్. డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత హెచ్ఐవి లేదా ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.యువత, విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండి ఎటువంటి దుర అలవాట్లు లేకుండా,మంచి ప్రవర్తన కలిగి ,వ్యాధుల నుండి దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం ఎన్.సి.సి క్యాడెట్లు విద్యానగర్ లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి వ్యాధికి మందు లేదని,కానీ నివారణ ఉందని, అది అవగాహనతోనే సాధ్యమని ప్రజలకు వివరించారు.పాశ్చాత్య దేశాల సంస్కృతి పట్ల ఆకర్షితులై చాలామంది యువత ఈరోగానికి గురవుతున్నారని, మంచి ప్రవర్తనతో విద్యార్థులు అభివృద్ధి బాటలో పయనించాలని డైరెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ కుమార్ రెడ్డి, సైన్స్ అండ్ ఇమ్మానిటీస్ విభాగాధిపతి డాక్టర్ సి రవీందర్ రెడ్డి,ఎన్.సి.సి ఆఫీసర్లు,లెఫ్ట్ నెంట్ గోవిందు మాధవయ్య,సబ్ లెఫ్ట్ నెంట్ వి మల్లికార్జున్ రెడ్డి,శోభారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ కుమార్ రాజు, ఎన్ సిసి క్యాడెట్లు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్ పేదల పక్షపాతి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పేదల పక్షపాతి అని మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొటార్వేడు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ శీలారాణి, ఎంపీటీసీ విమల ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అలాగే వైఎస్సార్సీపీ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను నేరుగా అందించడానికి వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారు. అదే విధంగా గ్రామ స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత జగనన్నదేనని అన్నారు. పేతల కోసం పోరాటం చేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి మరెన్నో సంక్షేమాలు అందుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు చెప్పే మాయ మాటలకు మోస పోకండని అన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంచి జగనన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి, వెంకటేష్, సర్పంచ్ విజయులురెడ్డి, కందయ్య, విజయ్, చందురాజు, ఎంపీడీవో మోహన మురళీ, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి,కార్యదర్శి వాణి పలువురు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కావాలి:తహసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- మండలంలోని 28 పంచాయతీలలో రెవిన్యూ సమస్యలు అక్కడక్కడే పరిష్కారం కావాలని తహసిల్దార్ భార్గవి అన్నారు, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో రెవిన్యూ సిబ్బంది ద్వారా ఎదురయ్యే సమస్యలు వారితో ఆమె మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు వీఆర్వో లు అప్పగించిన పనులు బాధ్యత కలిగి ఉండాలన్నారు, సాధారణ సమస్యలు, పరిష్కరించుటకు బాధ్యతగా నిధులు నిర్వహించాలన్నారు, రీ సర్వే, సాదా బైనామా, ముటేషన్ లాంటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విధంగా రెవిన్యూ సిబ్బంది పనిచేయాలన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, వీఆర్వోలు, సచివాలయం సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

అంజి వినాయకునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: పవిత్రమైన కార్తీకమాసంలో సంకట చతుర్దశి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసిన అంజి అంజి వినాయక స్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన చేసి గణపతి హెూమం శాస్త్రోక్తంగా చేశారు. అనంతరం అంజి అంజి వినాయక స్వామికి అభిషేకం నిర్వహించి స్వామివారికి విశేష అలంకారం చేశారు. ధూప, దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు. ఈ హెూమ పూజల్లో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, మండలి సభ్యురాలు కొండూరు సునీత, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజల్లోకి ముమ్మరంగా మినీ మ్యానిఫెస్టో

విశాలాంధ్ర - పలమనేరు: బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మరియు జనసేనల సమన్వయంతో రూపొందించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకెళ్ళనున్నట్లు పలమనేరు పట్టణ టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాట్ యాప్ మరియు మినీ మేనిఫెస్టో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఆర్.బి. సి కుట్టి మరియు ప్రధాన కార్యదర్శి గిరిబాబులు నాయకులకు వివరించడంతో పాటు సందేహాలను నివృత్తి చేశారు. ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో లేని అంశాలను క్షుణ్ణంగా వివరించడంతో పాటు భవిష్యత్ లో చేకూర్చే లబ్ది కొరకు కుటుంబంలోని సభ్యుల వివరాలను ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బాబు ష్యురిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో రూపొందించిన పత్రాలను వార్డు ఇంచార్జిలకు అందజేశారు.

ప్రమాద ఘంటికలు

విశాలాంధ్ర- తొట్టంబేడు: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తిరుపతి జిల్లా కేవీబీపురం మండలంలోని శ్రీకాళహస్తి-పిచ్చాటూరు, తొట్టంబేడు మండలంలోని శ్రీకాళహస్తి- కాళంగి ప్రధాన రహదారులపై ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. కోవనూరు, చిట్టత్తూరు, పవనవారి కండ్రిగ గ్రామాల వద్ద కాలువలు పొంగి వరద నీరు కాజే వే లపై ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కాజ్ వే లను దాటేందుకు వాహన చోదకులు అగచాట్లు పడుతున్నారు. బుధవారం పవనవారికండ్రిగ వద్ద కాజ్ వేదాటే సాహసం చేసి ఇద్దరు గొర్రెల కాపరులు వరద నీటి ఉధృతికి కొట్టుకొని పోయారు. స్థానికులు గుర్తించి వారిని ఒడ్డుకు చేర్చారు. కారాకొల్లు వద్ద దంపతులు వాగులో చిక్కుకున్నారు. చిట్టత్తూరు, బోనుపల్లె కాజ్ వేలు తుఫాన్లు వచ్చిన ప్రతిసారి వరద ఉధృతికి ఉప్పొంగి ప్రవహిస్తుంటాయి. ఈ తరుణంలో కాజ్ వేలు దాటాలంటే వాహన చోదకులు సాహసం చేయాల్సి వస్తోంది. ఈ మూడు ప్రాంతాల్లో కాజ్ వే ల ఎత్తు పెంచాలంటూ ప్రజలు ఎన్నో ఏళ్లుగా మొత్తుకుంటున్నా అటు అధికారుల్లో గానీ, ఇటు పాలకుల్లో గానీ చలనం లేని పరిస్థితి. అవసరం లేని చోట రూ.కోట్లు కుమ్మరించి వంతెనలు నిర్మిస్తున్న పాలకులు అవసరం ఉన్న చోట కనీసం కాజ్ వే ల ఎత్తు పెంచేందుకు కూడా ఆలోచిస్తున్నారంటే వారి నిర్లక్ష్యం ఏపాటిదో అర్థం అవుతుంది.

జేపీ శనక్ రాజు 15వ వర్ధంతి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక రుయా హాస్పిటల్ వద్ద జేపీ శ నక్ రాజ్ 15వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిత్తు జువెలరీస్ అధినేత జితేందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తన తండ్రి వర్ధంతి సందర్భంగా అన్నదానంతో పాటు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చెప్పడం జరుగుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, ప్రవీణ్ రాకేష్, రాజేందర్, యువరాజ్, రాజు విర్. రాజేందర్, జస్స, లీల ,కాంత రాఖీ ,సుష్మ పాల్గొన్నారు.

మేదరదొడ్డిలో మసీదు పనులు

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక మేధర దొడ్డిలోని మసీదు పనులు వేగవంతం అయ్యాయి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆయన మిత్రుడు పుంగనూరుకు చెందిన ఎం ఎం సంస్థల అధినేత మహమ్మద్ అలీ ఔదార్యంతో ముస్లిం సోదరుల ప్రార్థన కోసం మసీదు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మసీదు భవనం పురాతన మైందిగా పుంగనూరులోని తన స్నేహితుడు మహమ్మదాలిని ఆదేశించాడు ఆయన ఆదేశానుసారం దాదాపు రూ 70 లక్షలతో మసీదు పనులు చేపట్టారు ప్రస్తుతం ల్యాబ్ లెవల్ కి వచ్చింది.

ఓటు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు నమోదు ప్రక్రియపై డిసెంబర్ రెండు,మూడు తేదీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సత్యవేడు తహసిల్దార్ షేక్ జరీన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మండలంలో శనివారం,ఆదివారం రెండు రోజులు పాటు ఆయా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బిఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 10:00 గంటలు నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటున్న బిఎల్వోలకు కొత్తగా ఓటు నమోదు సంబంధించి అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు ఫారం 6, తొలగింపులు కోసం ఫారం 7,చేర్పులు,సరిచేయుట,ఓటు బదిలీలకు సంబంధించి ఫారం 8 ను పూరించి బిఎల్వోలకు అందించాలన్నారు. మండలంలోని దాదాపు 50 మంది బిఎల్వోలు ఓటు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

16 కోట్ల రూపాయలతో ఆసుపత్రి అభివృద్ధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు ప్రజల దశాబ్దాల కలైనా " 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సుమారు 16 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నిర్మించిన నేపథ్యంలో ఈ నెల 7వ తేదిన ప్రారంభోత్సవ కార్యక్ర మంను ఆసుపత్రి నూతన భవనాలు,అక్కడ జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ పరిశీలించడం జరిగింది. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి యొక్క నూతన భవన ప్రారం భోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హాజరవ్వుతున్నారు. కాబట్టి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పలమనేరు నియోజ కవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున్న హాజరుకావాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండిసుధా,మాజీ ఏఎంసీ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, శ్యామ్, కోదండరామయ్య, బి ఆర్ సి కుమార్,హరీష్,ముజ్జు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చాన్మా కమల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుల్జార్ రహీం ఖాన్, రవి, హైదర్, షబ్బీర్, మున్నా, నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.

3న జాతీయస్థాయి సాహితీ సదస్సు

విశాలాంధ్ర - పలమనేరు: ఈనెల మూడవ తేదీ ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో ప్రముఖ కవి రచయిత పోనుగోటి కృష్ణారెడ్డి సాహిత్యం పై జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసీనాథ నాయుడు తెలిపారు. 50 మంది కవులు రచయితలు ఈ సదస్సులో ప్రసంగిస్తారన్నారు. తెలుగు భాష సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సంక్షేమ పథకాల పంపిణీలో ఆలసత్వం వద్దు

-అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఎంపీపీ లతబాలాజీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పంపిణీలో ఆలసత్వం వద్దు, సమయానికి అందేలా చూడాలని ఎంపీపీ లత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ గర్భవతులు, రక్తహీనత లేని సమాజ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బాలింతలు, గర్భవతులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తోందని పంపిణీ లో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం సీడీపీవో పద్మసునందన మాట్లాడుతూ టీహెచ్ఆర్ కింద గర్భిణీలకు, బాలింతలకు బియ్యం, పప్పు, నూనె, 13 కోడిగుడ్లు అందిస్తున్నామని, అలాగే 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందని వివరించారు. ఈ క్రమంలో భాగంగా శివాలయం అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా అంగన్వాడీ కేంద్రంలో చేరిన విద్యార్థిని ఆశీర్వదించి అక్షింతలు వేశారు. అదే విధంగా చాకలివానిగుంట అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించి ఆశీర్వదించారు. విద్యార్థులకు అన్నప్రాసన్న చేపట్టారు. ఈకార్యక్రమంలోసూపర్వైజర్లుశామిని,ఇందిరాఅంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపడానికై మళ్ళీ మొదలైన అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఈరోజు 143వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్య నాయుడు గారు అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు, ఇందులో పాల్గొన్న నాయకులు అధ్యక్షుడు సుబ్ర హ్మణ్యం నాయుడు మాజీ సర్పంచ్ రవి నాయుడు, కార్యదర్శి కిట్టు, తెలుగు అధ్యక్షుడు శం కర్ చౌదరి, సుబ్రహ్మణ్యం, జనార్దన్, ఎత్తు రాజులు నాయుడు, నాగేష్, తదితరులు పాల్గొ న్నారు, పేదల కడుపు నింపడానికి మళ్ళీ మొదలైన ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ పేద ప్రజలు సద్వినియోగపరచుకోవాలని మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పలమనేరు: పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలతో ఎయిడ్స్ పై అవగాహనను కలిగించడానికి ర్యాలీ నిర్వహించారు .ఇందులో కళాశాల వాలంట ీర్లతో పాటు అధ్యాపకులు గంగవరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ లహరి పాల్గొన్నారని కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సుమారు 75 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్ల సిబ్బందితో కలసిపురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎంఆర్ సునీల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాస్పిటల్ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై ర్యాలీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ బస్టాండ్ నందు మానవహారం నిర్వహించారు యువతి యువకుల్లో ఎయిడ్స్ పట్ల అవగాహన ఉండాలని హెచ్ డి ఎస్ చైర్మన్ కళ్యాణ్ భరత్ ఎయిడ్స్ సోకిన వారి పట్ల సోదర భావంతో మెలగాలన్నారు వైద్యాధికారి పవన్ కుమార్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ యశోదమ్మ ఎన్ఎస్ఎస్ బాలాజీ బాలిక శిశు సంక్షేమ సంస్థ రేణుక భాయి ఏఎన్ఎం లత కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్‌తో వాలంటీర్ మృతి

విశాలాంధ్ర- సదుం : సదుం మండలం చెరుకు వారి పల్లి గ్రామ సచివాలయం లో పనిచేస్తున్న వాలంటీర్ గా ఉప్పరపల్లి కి చెందిన తాటిచెర్ల చిరంజీవి (30) బ్లడ్ క్యాన్సర్ తో మృతి చెందడం జరిగింది గత కొద్ది రోజులుగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న ఆయన వేలూరు సీఎంసీలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సచివాలయ సిబ్బంది చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఎంతో బాధపడ్డారు. ఆయనకు ఒక కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - సోమల/పులిచెర్ల: ప్రతి గ్రామంలో రక్షిత మంచి నీటి అవసరాల కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి అన్నారు. శు క్రవారం పుంగ నూరు నియోజకవర్గం సోమల మండ లంలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పర్య టించారు. ఈ పర్యటన సందర్భంగా మంత్రి చేతుల మీదుగా నడిం పల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, బొన మండలో ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభోత్సవాలు, అవుల పల్లిలో రూ. 1.10 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సోమేశ్వరాలయంకి శంకుస్థాపన చేశారు. దుర్గ మ్మ కొండ మీద జరుగుతున్న ఆలయ పనులను పరిశీ లించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లా డుతూ ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పట్టుదలతో రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో రోడ్ల నిర్మాణం పూర్తి చేశామ న్నారు. రక్షిత మంచి నీరు అందిం చడంలో భాగంగా ప్రతి గ్రామానికి ఓవర్ హెడ్ ట్యాంక్ కు ఏర్పాటు చేయడం జరుగుతు న్నద న్నారు. బొనమంద, బసవపల్లి దగ్గర వంతెన నిర్మాణాలను త్వరలో చేపట్టి పూర్తి చేస్తామన్నారు. అవుల పల్లి రిజర్వాయర్ నిర్మా ణానికి ఉన్న అడ్డం కులు త్వరలో తీరుతాయని, దీని ద్వారా సోమల, సదుం, పులిచెర్ల, పీలేరు, రొంపిచెర్ల మండలాలకు వ్యవసాయానికి, త్రాగునీ టికి సమస్య లేకుండా చూస్తామన్నారు. నాడు - నేడు క్రింద ఆసు పత్రి లలో మెరుగైన మౌలిక వసతులు కల్పించి అవసరమైన మేర వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల నిర్మించే దుకు కృషి చేస్తున్నామ న్నారు. వెయ్యి రూపాయలు దాటిన ఏ జబ్బుకైనా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తామని, దాదాపు 2,300 జబ్బులకు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందిస్తున్నామన్నారు. పేదవారికి నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా నాడు - నేడు కింద పాఠశాలలను ఆధునీ కరించి, ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి, విద్యా కాను కలు అందించి, ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించడం జరుగు తున్నద న్నారు. విద్యార్థులకు జగనన్న గోరుముద్ద ద్వారా పోషక ఆహా రాన్ని అందించే విధంగా ముఖ్యమంత్రి స్వయంగా మెనూ రూపొం దించారన్నారు.

విజయానందరెడ్డి వితరణ

విశాలాంధ్ర - చిత్తూరు: ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శు క్రవారం హెచ్ఐవి బారినబడ్డ 80 మంది చిన్నారులకు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి పౌష్టిక ఆహారానికి సంబంధించి కిట్లు బట్టలను ఉచితంగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి కూడా షుగర్ లాంటిదని ఈ వ్యాధి నయం కావడానికి మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. భయాందోళన చెందాల్సిన అవసరం లేదని మనోధైర్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ వైద్య సిబ్బంది ,రెడ్ క్రాస్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఈడీ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బస్టాండ్ లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు శుభ్రంగా లేని మరుగుదొడ్లను పరిశీలించి ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . బస్టాండ్ ఆవరణలో గుంతల మైన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని, మరుగుదొడ్ల శుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు సౌకర్యంగా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సదుపాయాలను ఆర్టీసీ కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో కార్పొరేషన్ పరిధిలో 1500 కొత్త బస్సులు రానున్నాయన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండాలని , నిశబ్దాన్ని ఛేదించి ఎయిడ్స్ వ్యాధి గురించి చర్చించాలి తెలియచేయడం అయినది ఎయిడ్స్ వ్యాధి రాకుండా నిరోధ్ వాడడం ద్వారా నివారించవచ్చు అని తెలియచేయడం జరిగింది.ఆ రక్షిత సెక్స్ ఎయిడ్స్ కు మూలం అని తెలియచేయడం జరిగింది. ఎయిడ్స్ వ్యాధి చికిత్స లేదు నివారణ ఒకటే మార్గం అని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో మధుసూదన్. తులసమ్మ.హెల్త్ సూపర్ వైజర్ జయలక్ష్మి.ఆరోగ్య కార్యదర్శి లు ఆశ కార్యకర్తలు. వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పథకాల పట్టిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కారిపాకం గ్రామ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పథకాల పట్టిక ఆవిష్కరణ శుక్రవారం జరిగింది మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన మేలును కొనియాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందని కారిపాకం సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి)13,47, 48,958/- పరోక్ష ప్రయోజనాలు (నాన్ డిబిటి)5,29,55,766/- మొత్తం 18,77,04724/- లబ్ది పొందారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటేశ్వర్లు మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం మండల జెసిఎస్ కన్వీనర్ వెంకటయ్య (చిన్న) అడ్వకేట్విజయ్ కుమార్ ఎంపీటీసీ మధుసూదన్ రావు సర్పంచ్ సచివాలయం కన్వీనర్లు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శం

వాలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి: వెందోటి కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర -బాలాయపల్లి : సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాలప్రజలు కోరుకుంటున్నారని, సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శం అని బాలాయపల్లి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి అన్నారు.శుక్రవారం వెంగమాంబపురం సచివాలయం లోమళ్లీ సీఎం జగనే ఎందుకు కావాలంటే సదస్సు నిర్వహించారు .జగన్ వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృ ద్ధితో ముందుకు నడిపిస్తున్నారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరు ణంలో జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న అంశంపైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఈ నాలుగున్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరించాలని ఆయన అన్నారు. వెంగమాం పురం సచివా లయం పరిధిలో ప్రభుత్వం నవరత్నాల పథకం కింద అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన,వైఎస్సార్ ఆసరా, చేయూత, వాహనమిత్ర, పింఛన్లు, నాడు నేడు, తదితర 33 కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ద్వారా సుమారు రూ. పదమూడు కోట్ల రూపాయలు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు . అర్హులైనప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధిని చేకూర్చినం దునే వై నాట్ 175 అంటున్నా మన్నారు. వెంకటగిరి నియోజకవర్గం లో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం జగనన్న తోనే సాధ్యమని ఆయన కొనియాడారు.వెంగమాంబపురం సచివాల యంలో ఒకరిద్దరు వాలంటర్లు పై ఫిర్యాదు లు వస్తున్నాయని ఈ నెలాఖరు లోగా పనితీ రు మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం వాలంటర్లు పైన సంక్షేమ కార్యక్రమాల బాధ్యత పెట్టిందన్నారు. వాలంటర్లు బాధ్యత గా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ భాస్కర్ రెడ్డి,మండల సచివాలయం కన్వీనర్ బంగారు ప్రసాద్ చౌదరి బాలాయపల్లి సొసైటీ అధ్యక్షులు పల్లంటి రాంబాబు నిడిగల్లు సొసైటీ అధ్యక్షులు రంగనాథం వెంగమాంబ పురం సర్పంచ్ వెంకటసు బ్బయ్య,తదితరులు ఉన్నారు.

వైసీపీ పాలనలో రైతే రారాజు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: వైసీపీ పాలనలో రైతులకు అన్ని సంక్షేమ పథకాల అమలు చేయడంతో రారాజుగా మారుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు .పులిచెర్ల మండలం దేవళంపేటలో శుక్రవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం లో మంత్రి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా అందరికీ పథకాలు అందజేస్తున్నారని ఎన్నికల మ్యానిఫెస్టో చెప్పిన పథకాలను నూటికి నూరు శాతం అమలు చేయడం జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తిస్థాయిలో నిర్మించి పంటలకు నీరు అందిస్తూ అందిస్తామని అన్నారు. అనంతరం చిన్నబెస్తపల్లిలో ప్రయాణికుల ప్రాంగణాన్ని ప్రారంభించారు. శనేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి టి. మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు హేమ సుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి ,సచివాలయల కన్వీనర్ మురవత్ భాష , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్, సర్పంచ్ ఉష రాణి నరసింహులు, ఎంపీటీసీ మంజులమునస్వామి, వైసిపి నాయకులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి, ఆనంద, మధుసూదన్ రెడ్డి, ఆనంద నాయుడు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్ల, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కందూరులో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వ ర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ కందూరు పురవీధులలో నిర్వహి ంచడం జరిగినది. ఎయిడ్స్ అంటూ వ్యాధి కాదని చికిత్స లేదని తగు జాగ్రత్తలు తీసుకొనవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ కుమార్, పిహెచ్ఎన్ రహిమ, సూపర్వైజర్ ప్రమీలమ్మ, ఎం ఎల్ హెచ్ పి లు శేషు కుమార్ భావన సింధు ఏఎన్ఎ ంలు భూదేవి బిందు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : అర్హత కలిగిన ప్రతి యువతి యువకుడు ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఇన్బానాథన్ కోరారు. ఈనెల తొమ్మిది వరకు 18 సంవత్సరాల పైబడిన యువతి యువకులకు నూతన ఓటర్ ఓటరుగా పేరు నమోదు చేసుకోవడం కోసం చివరగా డిసెంబర్ 9 వరకు అవకాశం ఉందని దీన్ని మండల పరిధిలోని యువతీ యువకులు ప్రజాప్రతినిధులు రాజకీయ పక్షాల నేతలు గ్రామాల్లో మరింత విస్తృతంగా ప్రచారం కల్పించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేసుకునేట్టు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా విద్యార్థిని విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్లు విజయ్ కుమార్ తులసీరామ్ సర్వేయర్ గిరి తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చెరుకు వారి పల్లెలో ప్రపంచ ఎయిడ్స్ డే

విశాలాంధ్ర -సదుం: సదుం మండలం చేరుకువారి పల్లి ప్రాథమిక ఆరోగ్య హాస్పిటల్ పరిధిలో డాక్టర్ శ్రీగిరేశ అధ్వ ర్యంలో ఆరోగ్య మరియు వైద్య సిబ్బంది .ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీగిరేశ మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరూ ఎయుడ్స్ పై అవగా హన కలిగి ఉండాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకొని ఆరోగ్యం గా జీవిం చాలని హెచ్ఐవి నివారణ మన అందరి బాధ్యత, గురించి అందరూ చర్చిచుకొందాము , సమా జం కాపాడుకుందాం యని తెలిపారు. ఎయిడ్స్ నివారణ ఎంతో ముఖ్యమని నివారించే తమ కుటుం బాలు ఎంతో సంతోషంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది ఉదయ్ భాస్కర్,నీలకంఠ, జానకి,శిఖామణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీ సర్స్ రషీద్,దీప,ఆరోగ్య సిబ్బంది హేమలత,సర్తాజ్, నాగరత్నమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన ప్రదర్శన

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని భాస్కరపేట పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో శుక్రవారం పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. భాస్కర పేట పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం ఈ వ్యాధి లక్షణాలు, కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి స్టెప్స్ సంస్థ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఎల్ టి రెడ్డి, సుజాత, సంస్థ సిబ్బంది రమేష్, గాయత్రి, సురేష్, దేవా, కళావతి, సునీత పాల్గొన్నారు.

గడప గడపలో.. ఆత్మీయ స్వాగతం

- ప్రతి ఇంటా చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ పలుకరింపు

- వచ్చే ఎన్నికల్లో మోహిత్ ను గెలిపించాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : "కులం, మతం, పార్టీ, వర్గం అన్న తేడాలు లేకుండా జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి తుడా నుంచి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు పెట్టిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్క ర్ రెడ్డి పట్ల ఆదరణ చూపిస్తూన్న జనం తమ ఇంటి ముం దుకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మికి ఆత్మీయ స్వాగతం పలికారు. తమ బిడ్డ చెవి రెడ్డి మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిం చాలన్న ఆమె విజ్ఞప్తికి తప్పకుండా ఆదరిస్తామని మాట ఇచ్చారు." తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామంలోని అరు ణకాలనీ, రజకుల కాలనీ, బ్యాంకు కాలనీలలో శుక్రవారం గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మి వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గడపలో ఆమెను ఆత్మీయంగా పలుకరించి హారతులతో ఘన స్వాగతం పలికారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకు ంటూ ఆయన కుమారున్ని తప్పకుండా ఆదరిస్తామని హామీ ఇచ్చా రు. గ్రామంలో కనిపించిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు అడగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతు న్నాయా ? లేదా ? తెలుసుకుని తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆశీర్వ దించాలని అభ్యర్థించారు. ప్రధానంగా పుదిపట్ల గ్రామంలో తుడా నిధులతో మంజూరు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సిమెంటు రోడ్లు వంటి వాటిని అక్కడి గ్రామస్తులకు గుర్తు చేశారు. పలు చోట్ల మహిళలు చెవిరెడ్డి లక్ష్మీతో మాట్లాడుతూ తన నియోజ కవర్గ ంలో ఎవ్వరికి కష్టం వచ్చినా ఒక్క క్షణం ఆలస్యం చేయకు ండా ఆదుకునేందుకు పరుగెత్తుకు వచ్చే చెవిరెడ్డి వంటి నాయకుడు ఎమ్మెల్యేగా తమకు దొరకడం అదృష్టమంటూ తప్పకుండా ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆదరిస్తామనడంతో ఆమె వెంట వచ్చిన వారి లో సంతోషం నిండుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

---- ఎస్కేఆర్ కళాశాల ప్రిన్సిపల్ ----

విశాలాంధ్ర - గూడూరు : ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఎస్కేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గూడూరు పట్టణంలోని ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్,రెడ్ రిబ్బన్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు మ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటించి మంచి సమాజాన్ని నిర్మిం చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాల న్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్ , రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీర కుమార్ , అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పులిచెర్లలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: -పులిచెర్ల మండలం కల్లూరులో వైద్యాధికారి జానకి రావు కొత్తపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తులసిరాం ,ఎన్ ఎస్ ఎస్ పి ఓ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైద్యులు ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి యల్లయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో భారీగా పంట నష్టం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : అకాల వర్షాలతో భారీగా పంట నష్టపోయింది. తద్వారా అన్నదాతలు విలవిలపోతున్నారు. వందల ఎకరాల్లో పంటలు నీటి పాలు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతన్నలు వేడుకుంటున్నారు. ఈదురుగా లులతో కూడిన వడగళ్ల వానలు రైతులకు కడగండ్లు మిగిల్చాయి.వందల ఎకరాల్లో పంటలు దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చే పంట నీటిపాలవడంతో పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.వరదయ్యపాలెం మండలం బత్తుల వల్లం పంచాయితీ పరిధిలోని వందల ఎకరాలు మొత్తం మునిగింది బత్తులవల్లం సమీపంలోని ఏరు లోని నీటి ప్రవాహం అధికమై గట్టు తెగిపోవడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్టం లక్షలలో ఉంటుందని అంచనా వేస్తున్నారు.

బ్రేక్ ఇన్స్ పెక్టర్‌కు మాతృ వియోగం

విశాలాంధ్ర - గూడూరు : తడ మండలంలో బ్రేక్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న విఘ్నేశ్వరలాల్ కు మాతృవియోగం కలిగింది. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు గూడూరు రూరల్ మండలంలోని మేగనూరుకు వెళ్లి ఆమె మృతదే హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల గంగమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజ లు చేశారు. ఆలయంలో ఉదయం అమ్మవా రిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు .ఆలయ అర్చకులు మల్లేష్ భరద్వాజ్ పూజా కార్యక్రమం నిర్వహిం చారు.

పంట పొలాల పై ఏనుగుల దాడులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండల పరిధిలోని అన్నెమ్మగారిపల్లి పంచాయతి కి చెందిన ఎర్రగుంతలపల్లి లో ని ప్రభాకర్ రెడ్డి కి చెందిన రెండు ఎకరాల వరి రెడ్డెప్ప కు చెందిన ఒక ఎకరా వరి పంటల పై గత రాత్రి ఆరు ఏనుగుల గుంపు దాడులు చేశాయని వాపోయారు. చేతికి వచ్చిన వరి పంట లు ఈ విదంగా తొక్కి నాశనం చేసి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. అలాగే కొబ్బరి చెట్లు ను పీకి ధ్వంసం చేశాయని తెలిపారు. ప్రభుత్వం ,అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

జర్మనీ పెప్పర్ కంపెనీ ప్రతినిధుల రాకతో గోపిశెట్టిపల్లిలో

భారీ బందోబస్తు

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని ఆరడుగుంట పంచా యతీ పరిధిలో ఏర్పాటు కానున్న జర్మనీ పెప్పర్ ఎలక్ట్రికల్ బస్సు తయారీ పరిశ్రమ కు అధికారులు భూ సేకరణ చేపట్టడంతో గోపి శెట్టిపల్లి గ్రామంలో ఉన్న 110 కుటుంబాల భూములు దాదాపు 130 ఎకరాలు పూర్తిగా పరిశ్రమకు వెళ్ళిపోతుండడంతో గోపిశెట్టి గ్రామానికి చెందిన రైతన్నలు స్థానిక తాసిల్దారు సీతారామకు తమ భూములు కాపాడాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎలాంటి స్పందన లేకపోవడంతో పలమనేర్ ఆర్ డి ఓ మనోజ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అయినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి హామీ రాకపోవడంతో నిరసనగలం వినిపించడం జరిగింది శుక్రవారం రోజున జర్మనీ పేపర్ కంపెనీ సీఈవో బృం దం ఆ ప్రాంతంలో పర్యటించడంతో రైతుల నుండి ఎలాంటి వ్యతిరేకత రాకుండా ఉండడం కోసం రైతులను ఇండ్ల నుండి బయటకు రానివ్వకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది గట్టి పోలీసు బందోబస్తు నడుమ జర్మనీ బృందం గోపిశెట్టి ప్రాంతంలో పర్యటించడం జరిగింది. రైతన్నలు తమ హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ పెద్దలు హౌస్ అరెస్టు చేయడం దారుణం అన్నారు.

సుదర్శన్ రెడ్డికి సీపీఐ ఘన నివాళి

విశాలాంధ్ర -తిరుపతి: నారాయణవనం మండల మాజీ ఎంపీపీ, డిసిసిబి మాజీ డైరెక్టర్, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్, బాలాజీ సొసైటీ మాజీ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి భౌతిక కాయానికి పలువురు నివాళులు అర్పించారు. సీపీఐ సీనియర్ నాయకులు బి.తులచంద్ర, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం ప్రసాద్, బాలాజీ సొసైటీ కార్యదర్శి శివకుమార్, డైరెక్టర్ కృష్ణ, సొసైటీ సభ్యులు భాస్కర్ రెడ్డి తదితరులు సుదర్శన్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

టీటీడీకి రూ.5 కోట్ల విద్యుత్ గాలిమర విరాళం

- ఏర్పాట్లను పరిశీలించిన ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ముంబైకి చెందిన విష్ విండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ టీటీడీకి రూ.5 కోట్ల విలువైన 800 కిలోవాట్‌ల విద్యుత్ ఉత్పత్తి చేసే గాలిమరను విరాళంగా అందించారు.తిరుమల జిఎన్‌సి ప్రాంతంలో గాలిమర ఏర్పాట్లను శుక్రవారం ఉదయం టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎపిఎస్ఇబి నుండి అనుమతులు వచ్చిన తరువాత టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించనున్నారు.ఈ విద్యుత్ గాలిమర ద్వారా సంవత్సరానికి 18 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. దీనివలన ప్రతి ఏడాది టీటీడీకి రూ.కోటి ఆదా అవుతుంది.కాగా ఇప్పటికే టీటీడీ అవసరాలకు 15 సంవత్సరాల క్రితమే ఈ కంపెనీ వారు 1.03 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు గాలి మర్లను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను ఈ కంపెనీ వారే చూసుకుంటున్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న 0.8 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే గాలిమర నిర్వహణను కూడా వీరే చూడనున్నారు.ఈ కార్యక్రమంలో జేఈవో సదా భార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఈ -2 జగదీశ్వర్ రెడ్డి, డిఈ ఎలక్ట్రికల్ రవిశంకర్ రెడ్డి, ఇఇలు సురేంద్ర నాథ్ రెడ్డి, శ్రీనివాసులు, కంపెనీ ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

శని,ఆది వారాల్లో ఓటర్ జాబితాపై ప్రత్యేక శిబిరాలు

- ఓటర్ నమోదు అధికారి హరిత

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గపు పరిధిలో కొత్త ఓటర్ల నమోదుకు, సవరణలకు సంబందించి డిసెంబర్ 2,3వ తేదిలందు ప్రత్యేక శిబిరాలను ఆయా పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 167 తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గపు పరిధిలోని 267 పోలింగ్ కేంద్రములందు బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రములందు ముసాయిదా ఓటర్ల జాబితాలతో వుంటారని, ఓటర్లలు తమ పేర్లను ఓటర్ల జాబితాలో సరిచూసుకో వచ్చునని, ఒకవేళ తమ పేరు ఓటర్ల జాబితాలో లేనిచో ఫారం 6తో కొత్తగా నమోధు చేసుకొనవచ్చునని, ఏవైనా సవరణలు వున్నచో ఫారం 8 దాఖలు చేయవచ్చునని, ఎవరైనా ఓటర్ ఇటీవల చనిపోయి వున్నచో, సంబంధిత కుటుంబ సభ్యులు మరణ ధ్రువపత్రములు జతపరచి ఫారం 7 ద్వారా చనిపోయిన ఓటర్ పేరు ఓటర్ల జాబితా నుండి తొలగించుటకు బూత్ లెవెల్ అధికారికి దరఖాస్తు స్వయముగా అందజేయవచ్చునని కమీషనర్ హరిత ఐఏఎస్ తెలియజేసారు.

23 పరిశ్రమలకు రూ. 1.43 కోట్లు ప్రోత్సాహకాలకు ఆమోదం: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : పి.ఎం.ఈ.జి.పి రుణాలను, ఉద్యమ్ 2023-24 లక్ష్యాల మేరకు సకాలంలో మంజూరు, గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు నిబంధనల మేరకు అమలు చేయాలని, తదనుగుణంగా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను లబ్దిదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలిస్తే 268 యూనిట్ల లక్ష్యానికి గాను 558 యూనిట్లు మంజూరు చేయగా 346 గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన వాటి మంజూరు కొరకు తరిత గతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత మేరకు సత్వరమే యూనిట్లు మంజూరు, పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్ చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. రెజిస్ట్రేషన్స్ , పీడీ,మెప్మాలతో సమన్వయము చేసుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.సింగి ల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుండి 550 పరిశ్రమలకు గాను 450 అనుమతులు ఇచ్చామని మరో 41 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 23 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 1.43 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 16, విద్యుత్ సబ్సిడీ 3, వడ్డీ రాయితీ 3, స్టాంప్ డ్యూటీ మినహాయింపు 1 యూనిట్లకు ఆమోదించారు. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ 2023 నాటికి ఎగుమతులు రూ. 4947 కోట్లు గా ఉందని తెలిపారు. క్లస్టర్ అబివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భ ంగా అధికారులు వివరిస్తూ ప్రింటింగ్ క్లస్టర్ తిరుపతికి గాను రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపా రని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు భద్రత ప్రమాణా లు అమలుచే యాలని, ప్రమాదాల నివారణకు తరచూ సంబందిత అధికారులు సేఫ్టీ మెజర్మెంట్ పై అవగాహన కల్పించి తప్పని సరిగా నిబంధనల మేరకు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అధికారులు వివరిస్తూ 500 మందికి పైన కార్మికులు పనిచేస్తున్న 25 పరిశ్రమలను తనిఖీ చేశామని పరిశ్రమలో మెరుగైన చర్యలకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. 100 నుండి 250 మధ్య కార్మికులు గల పరిశ్రమల తనిఖీ చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమ తులు వివిధ శాఖల అధికారుల వద్ద పెండింగ్ అంశాలు ఉంటే సత్వ రమే పరిష్కరించాలని ఆదేశిం చారు. జిల్లాలో ఏపిఐఐసి తిరుపతి ద్వారా భూమి కేటాయించబడిన 146 పరిశ్రమలు మరియు నాయు డుపేట స్పెషల్ జోన్ ద్వారా భూమి కేటాయించబడిన 70 పరిశ్ర మలు వివిధ దశలలో వున్నాయి అని, త్వరితగతిన ఉత్పత్తులు ప్రారం భించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి డిప్యూటీ జడ్ ఎం జవహర్ బాబు, తిరుపతి స్పెషల్ జోన్ అధికారి విజయరత్నం, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నరేంద్ర, పీడీ జ్యోతి, మేప్మా రాధమ్మ, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, తదితర అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి రెండు బస్సులు విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీకి శుక్రవారం ఉదయం రెండు బస్సులు విరాళంగా అందాయి. చెన్నైకి చెందిన ప్రముఖ విద్యా సంస్థ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నారాయణరావు రూ.80 లక్షల విలువైన రెండు బస్సులను అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను ఈవో ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, తిరుమల డిఐ జానకిరామరెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ చందన ప్రియకు జాతీయ అవార్డు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని పెద్ద ఉప్పరపల్లి పశు వైద్యాధికారిని మారసాని చందన ప్రియ జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈక్రమంలో విజయవాడ గన్నవరం ఎన్టీఆర్ కళాశాలలో జాతీయ టెక్నికల్ కాన్ఫరెన్స్ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సత్యకుమారి చందన ప్రియకు ఈ ఆ వార్డు ను అందజేశారు. రెండు రోజులుగా జరిగిన ఈ టెక్నికల్ సదస్సు లో దేశవ్యాప్తంగా 231 మంది పశు సంవర్ధక శాఖకు చెందిన వారు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన డాక్టర్ చందన ప్రియ గొర్రెలకు శస్త్ర చికిత్సలు చేయడం పై ప్రయోగాత్మకంగా వివరించడం లో ప్రతిభ చూపినందుకు ఈ అవార్డు కు ఎంపిక చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన ప్రియ మాట్లాడుతూ జాతీయ పురస్కారం అవార్డు రావడంతో తనకు మరింత బాధ్యతలను పెంచిందన్నారు. ఈ అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

ముక్కంటి సేవలో మాజీ మంత్రి గంటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం మాజీ మంత్రి, ప్రస్తుత విశాఖ (ఉత్తర) శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు తన జన్మదినం పురస్కరించుకుని దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వదించారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నేతలు కాసరం రమేష్, చక్రాల ఉష, జనసేన నేత కొట్టే సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయండి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -పలమనేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముంగిటికి తెచ్చేందుకు చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు .శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పలమనేరు ఆర్డిఓ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి కాంట్రాక్టర్లతో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణ పనులను నిర్దేశించిన గడువు లోపుపూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు పనులను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయండి

- ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ కిట్లు పంపిణీ చేసిన ఎంపిడివో

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని తిరుపతి రూరల్ మండల ఎంపిడివో కె.రమేష్ బాబు పిలుపునిచ్చారు.తిరుపతి రూరల్ మండల ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల కు క్రీడా పరికరాల కిట్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశా రు.ఎంపిడిఒ కె.రమేష్ బాబు మాట్లాడుతూ డిసెంబర్ 15 నుండి 2024 జనవరి 3 వరకు వివిధ స్థాయిల్లో పోటీలు జరు గుతాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ లో భాగంగా క్రీడాకా రులకు

ఉచితంగా పరికరాలను అందజేస్తుందని ఎంపీడీవో తెలిపారు. క్రీడల లో రాణించాలన్నఉద్దేశంతో వీటిని అందజేస్తున్నామని స్పష్టం చేశారు.